# అంగరంగ వైభవంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర.



**మామిడికుదురు.మార్చి 18(ప్రభాతవార్త)**మామిడికుదురు గ్రామ దేవత శ్రీనూకాలమ్మా అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాల కాంతులు, పలురకాల బెంగళూరు పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తీన్మార్ వాయిద్యాలు, గరగ నృత్యాలు,చిత్ర విచిత్ర వేషధారణలు, బాణాసంచా కాల్పులు భక్తుల కోలాహలం నడుమ జాతర మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది.వేలాది మంది భక్తులు జాతర మహోత్సవంలో పాల్గొని ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. బుధవారం భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆదివారం వరకు ఆరు రోజులు అమ్మవారి జాతర మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.జాతర మహోత్సవం సందర్భంగా ప్రతీ రోజూ ఆలయం వద్ద పలు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# రూ. 3.50 లక్షలు విలువైన గంజాయి పట్టివేత.. రెండు మోటార్ బైక్ లతో ఐదుగురు అరెస్ట్



**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి గ్రామశివారున బుధవారం సాయంత్రం 516 ఈ జాతీయ రహదారిపై ఎస్. ఆర్. సి వద్ద పోలీసులు వాహన తనిఖీల్లో రూ. 3.50 లక్షలు ( బయట మార్కెట్ ధర ) విలువైన 70 కిలోలు గంజాయిని పట్టుకోవడం జరిగిందని జడ్డంగి ఎస్. ఐ. చినబాబు తెలిపారు. ఎస్. ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా చింతపల్లి పరిసర ప్రాంతంలో ఓ వ్యక్తి వద్ద 70 కిలోలు గంజాయిని కొనుగోలు చేసి రెండు మోటార్ బైక్ లపై తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు జడ్డంగి ఎస్. ఆర్. సి నుండి ఏ. బి. కాలనీ వైపు వెళ్లే రోడ్డు వద్ద గంజాయితో బాటు ఐదుగురు వ్యక్తులు, ఆరు సెల్ ఫోన్లు, రూ. 900 నగదుని పట్టుకొని మధ్యవర్తులు, గెజిటెడ్ అధికారి సమక్షంలో నిర్ధారణ ...

# ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలు



**మామిడికుదురు.మార్చి 18(ప్రభాతవార్త)**నగరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఏఎంసీ ఛైర్పర్సన్ పెనుమాల లక్ష్మి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం బుధవారం ఛైర్పర్సన్ లక్ష్మి అధ్యక్షతన జరిగింది.వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పాడి రైతులకు సేవలందించాలన్న లక్ష్యంతో త్వరలో పాశర్లపూడి,రాజులపాలెం గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.పాడి రైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఛైర్పర్సన్ కోరారు.సమావేశంలో వైస్ చైర్మన్ గుడాల వెంకట రమణ,కమిటీ కార్యదర్శి జి.ప్రదీప్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనులు చెంతకే పౌష్టికాహార సేవలు.. వేగవంతంగా భవన నిర్మాణ పనులు



**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త** దశాబ్దకాలం పైగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారానికి రెండు కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నుండి మారుమూల గిరిజన గ్రామానికి మినీ అంగన్వాడీ కేంద్రంతో భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయితీ లోతావారివీధి గ్రామానికి గత జనవరి నెలలో పి. ఎం. జన్ మాన్ ( పి. వి. టి. జి గ్రామం ) మినీ అంగన్వాడీ కేంద్రం మంజూరు కావడంతో వర్కర్ కె. నూకరత్నం ఎంపిక అయ్యి సేవలను అందిస్తోంది. పి. ఎం. జన్ మన్ లో రూ. 12 లక్షలుతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ గ్రామంలో 50 గృహాల్లో 64 కుటుంబాలు పరిధిలో 253 మంది గిరిజనులు నివసిస్తున్నారు. 30 మందికి అంగన్వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహార సేవలు అందుతున్నాయి. కిర్రాబు పంచాయితీ బొడ్లగొందిలో కూడా ఇదే తరహాలో మినీ అంగన్వాడీ కేంద్రం మంజూరు, భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

# కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు



**గోపాలపురం మార్చి 18, (ప్రభాతవార్త):**కష్టమైనా ఇష్టపడి చదివితే ఏ విద్యార్థి అయినా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, అందుకు విద్యార్థి విశాల్ ఉదాహరణ అని చిట్యాల సొసైటీ చైర్మన్ గద్దె హరిబాబు అన్నారు. గోపాలపురం మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చెమటపల్లి విశాల్ అనే విద్యార్థి ఇటీవల జరిగిన పరిక్షల్లో ఉత్తీర్ణత సాధించి జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలకు ఎంపికయ్యాడు. దింతో అభినందన సభ ఏర్పాటు చేసి విశాల్ ను ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు బుధవారం అభినందించారు. పూల భోకేలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి అవకాశాలు దక్కుతాయాన్నారు. విద్యార్థులందరు విశాల్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతియేట జరిగే నవోదయా పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీపరిక్షలకు సిద్ధపడాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడేలా చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్యార్థులకు తర్ఫీదునివ్వాలని హరిబాబు కోరారు. టీడీపీ నాయకులు నూతంగి దొరబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా ఆడి మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవాలన్నారు. నేటి కంప్యూటర్ కాలంలో అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. హెచ్ఎం టి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ఐఎఫ్ఎస్ రిటైర్డ్ అధికారి పీతల ప్రసాద్ బాబు, ఎస్ఎంసీ చైర్మన్ అమృత, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత గ్రామాలే లక్ష్యం సర్పంచ్ విజయలక్ష్మి



**అల్లవరం,మార్చి18,(ప్రభాతవార్త),** చెత్త రహిత గ్రామాలే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటిలో పాడైన అట్టపెట్టేలు,ఇనుప సామాన్లు,ప్లాస్టిక్ వ్యర్థాలను సంపదగా మార్చేలా పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛరథం వాహన కార్యక్రమాన్ని చేపట్టిందని బోడసకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అన్నారు.స్వచ్ఛరథంకి పాడైన ఇనుము,అట్టముక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇస్తే మనకి నిత్యావసరాలు సరుకులు అందజేస్తారని ఈ అవకాశాన్ని గ్రామప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని విజయలక్ష్మి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు,చింతం శ్రీను,చిట్టిబాబు,వినాయకరావు,అంగన్వాడీ టీచర్లు,హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ముసుగులో జుగుప్సాకర నృత్యాలు, పాటలే.. నా?



**యు.కొత్తపల్లి, మార్చి 18(ప్రభాతవార్త) :** గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ దేవతల పండుగలకు, జాతర్లకు ప్రాధాన్యత ఎక్కువగానే ఉంటుంది. ప్రతీ గ్రామంలో గ్రామ దేవత ఉంటుంది. ఆ గ్రామ దేవతల జాతర్లు, తీర్థాలను బంధుగణంతో కలిసి ఉత్సాహంతో జరుపుకోవడం ఆనవాయితీ. భక్తి శ్రద్ధలతో జరుపుకోవాల్సిన జాతర్లు, తీర్థాలు నేటి రోజుల్లో జుగుప్సాకరంగా తయారయ్యాయి. భక్తి ముసుగులో అశ్లీల, ద్వంద్వార్థాలతో కూడిన అసభ్యకర నృత్యాలతో సాగుతున్నాయి. దీంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ దేవతల జాతరలు గత రెండు మూడురోజులుగా జరిగాయి. ఆలయాలు, ఉత్సవ కమిటీ సభ్యులు ఈ జాతర్లలో సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో వివిధ ప్రాంతాల నుంచి యువతీ యువకులను రప్పించి ద్వంద్వార్థాల, అశ్లీల సాహిత్యానికి నృత్యాలు చేయించారు. వీటిని తిలకించడానికి ముఖ్యంగా యువత ఆసక్తి చూపుతున్నారు. జాతరలు, తీర్థాల అసలైన పరమార్థాన్ని వదిలి వెకిలి నృత్యాలు, ద్వంద్వార్థాలతో కూడిన సినిమా సాహిత్యానికి ఆకర్షితులవుతున్నారు. బంధువులందరితో సంతోషంగా జరుపుకోవాల్సిన జాతరలు గొడవలు, తగాదాలు మధ్య జరుపుకోవడం ఏటికేడు ఆనవాయితీగా మారుతుంది. గత మూడు రోజు క్రితం ఉప్పాడ శివారు కొత్తపట్నంలో జరిగిన గ్రామ దేవత జాతరలో రామాలయం ముందే యువతులతో ద్వంద్వార్థాల సాహిత్యానికి నృత్యాలు, శ్రీరాంపురంలో పోటాపోటీగా ఇవే నృత్యాలు ఏర్పాటు చేసారు. వీటిని తిలకించడానికి యువత పెద్ద సంఖ్యలో రావడం ఆందోళనకర విషయమే. ఇటువంటివి ఇకనుండైనా జరగకుండా తల్లిదండ్రులు, అధికారులు, పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించి నిషేధించాలని భక్తులు కోరుతున్నారు.

# ర్యాలిలోశ్రీ గోపాలస్వామివారి రాజగోపురం నిర్మాణానికి శ్రీకారం...ఈఓ, వెంకటరమణ మూర్తి.




**ఆత్రేయపురం,మార్చి, 18,(ప్రభాత వార్త )** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి ఆలయ క్షేత్రపాలకులు శ్రీ గోపాల స్వామి వారి ఆలయం రాజగోపురం నిర్మాణానికి బుధవారం సిహెచ్. కళ్యాణ్, అసిస్టెంట్ ఇంజనీర్, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం, మార్కింగ్ వేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, శ్రీ వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆలయ ఛైర్మన్ నామాల శ్రీనివాసు, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డతీగలలో అంధకారంలో మగ్గుతున్న వీధి..

## అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

### - తక్షణమే వీధిలైట్లను పునరుద్ధరించాలని డిమాండ్



**అడ్డతీగల, మార్చి 18, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న వీధిలో గత నెల రోజులుగా వీధిలైట్లు పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ వీధి అంతా అంధకారంలో ఉండిపోవడం వల్ల నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.ప్రధాన కూడలికి మరియు పోలీస్ స్టేషన్కు సమీపంలో ఉండే ఈ వీధిలో లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారు. పూర్తి చీకటి అలుముకోవడంతో వీధి కుక్కల బెడద, పాములు, విష కీటకాల ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా, అంధకారం కారణంగా రాత్రి వేళల్లో దొంగతనాలకు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఏర్పడుతోందని వారు వాపోతున్నారు.ఈ ప్రధాన సమస్యపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారి నుండి కనీస స్పందన కరువైంది. నెల రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పదేపదే మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తక్షణమే మరమ్మతులు చేపట్టి వీధిలైట్లను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో స్థానికులందరం ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# విద్యాబాల మందిర్ కరస్పాండెంట్ అనురాధకు ఉగాది పురస్కారం



**కొత్తపేట, మర్చి 18,(ప్రభాతవార్త)**కొత్తపేట విద్యా బాల మందిర్ స్కూలు కరస్పాండెంట్ రామోజు అనురాధకు ఉగాది పురస్కారం లభించింది రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ దిడ్ల సురేష్ ఆధ్వర్యంలో 2026 ఉగాది పురస్కారాల మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పరాభవనామ సంవత్సరం పంచాంగం శ్రవణం చేసి అన్ని రాసులు వారికి రాశిఫలాలు వివరించారు మెజీషియన్ చింతా శ్యామ్ వాఖ్యాత గా ఉగాది పురస్కారం మహోత్సవం జరిగింది ఈ పురస్కారానికి అనురాధ ఎంపికకాగా విక్టరీ వెంకటరెడ్డి కళారత్న డాక్టర్ కొండా నరసింహారావు కళారత్న కొండా అలివేలు మంగాదేవి దంపతుల చేతుల మీదుగా అందుకున్నారు ఈ కార్యక్రమంలో మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## --మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు



**కాకినాడ రూరల్ , మార్చి 18 (ప్రభాతవార్త):**రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు పేర్కొన్నారు. బుధవారం రూరల్ మండలంలోని తూరంగి ,సర్పవరం కరప మండలాలలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను కలిసి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఇది ముమ్మాటికి రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులతో ముచ్చటించారు. కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబిక జాతరలో కట్టుదిట్టమైన బందోబస్తు

## -- సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణ



**ఆలమూరు, మార్చి 18, (ప్రభాతవర్త)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.జాతర ప్రాంగణంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సీఐ విద్యాసాగర్ స్వయంగా పర్యవేక్షణ చేపట్టారు. ముఖ్యంగా క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో పోలీసులు నిరంతరం పహారా కాస్తూ భక్తులకు భద్రత కల్పిస్తున్నారు.మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ, భక్తుల రాకపోకలను సజావుగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే చర్యలు తీసుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.అనంతరం సీఐ విద్యాసాగర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఉగాది పురస్కారానికి అయ్యప్పస్వామి ఎంపిక..



**అంబాజీపేట,మార్చి18, (ప్రభాతవార్త):**తెలుగువారి తొలి పండుగ "ఉగాది" పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారానికి ముక్కామల గ్రామానికి చెందిన పసుపులేటి అయ్యప్పస్వామి గరగ నృత్య విభాగంలో ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం విభాగంలోని యూత్ అడ్వాన్స్మెంట్ సాంస్కృతిక శాఖ ఉగాది పురస్కారాలను కళారత్న విభాగంలో 40 మందికి, సాంస్కృతిక విభాగంలో 124 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటించింది. ఈ నెల 19న (నేడు)విజయవాడలో జరిగే ఉగాది సంబరాల్లో ఈ అవార్డును అయ్యప్పస్వామి అందుకోనున్నారు. కళారత్న పురస్కారాలకు సంబంధించి రూ.50 వేల నగదు, హంస ప్రతిమ బహుకరించి సన్మానించనున్నారు. ఉగాది పురస్కారంగా రూ.10 వేల నగదును, మెమోంటో జారీ చేస్తారు.

# దాతల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తాం..

## -హెచ్ఎం కేశవాచార్యులు..



**అంబాజీపేట,మార్చి 18, (ప్రభాతవార్త):**దాతల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని,ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పి.వి.కేశవాచార్యులు అన్నారు. మండలంలోని తొండవరం జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి రూ.2.30 లక్షలను హెచ్ఎంకు పలువురు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కేశవాచార్యులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పేరాబత్తుల శేషగిరిరావు, అర్జునరావు, మోహనరావులు రూ.లక్ష,వెంపరాల భానుప్రకాష్,సుబ్రహ్మణ్యం. రూ.50వేలు, వెంపరాల యజ్ఞేశ్వరశాస్త్రి చింతామణి కుటుంబ సభ్యులు రాజారమేష్ రూ.50వేలు, చిట్టూరి కృష్ణమూర్తి కుమార్డు సూర్య నారాయణ రూ.30వేలు విరాళాలను అందించారన్నారు. దాతల సహకారంతో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం దాతలను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పినిపే సత్యనారాయణ, జన సైనికుడు పేరాబత్తుల రాజు తదితరులు ఉన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# కడియం మసీదులో ఘనంగా రంజాన్ విందు.



**కడియం, మార్చి 18 ( ప్రభాతవార్త)** మండల కేంద్రం కడియం గ్రామం లో ఉన్న మస్జిద్,- ఏ - కౌసర్ మసీదులో ఇస్లాం సోదరులకు గిరిజాల బాబు ఇఫ్తార్ విందు ఇచ్చిన సందర్భంగా గూడూరు శ్రీనివాస్,యాదల సతీష్ చంద్ర స్టాలిన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు 22 ఏళ్ళగా ఇఫ్తార్ విందు ఇస్తున్న రాష్ట్ర వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గిరిజన బాబు అభినందనీయుడని,,రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. కులాలకు,మతాలకు అతీతంగా గిరిజాల ఇఫ్తార్ విందు ఇవ్వడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.. అనంతరం గిరజాల బాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేస్తూ,అల్లా దయతో అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.తాను ఎప్పుడూ ముస్లిం సోదరులకు అండగా ఉన్నానని, ఇక ముందు కూడా అండగా ఉంటానన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తితో నెలరోజుల పాటు ఉపవాసాలు చేస్తారన్నారని, ఈ రంజాన్ నెలలో తాను కూడా పాలుపంచుకోవడం ఎంత సంతోషాన్ని ఇస్తుంది అన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో తాడల్ చక్రవర్తి, వెలుగుబంటి అచ్యుతరామ్, తోట రామకృష్ణ, తాటికొండ విష్ణు, సాపిరెడ్డి సూరిబాబు,సాపిరెడ్డి కామేష్, చిలుకూరు రామకృష్ణ,షేక్ సలీం, షేక్ సర్కార్ బాషా, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు ఏం.డి ఆరిఫ్,మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు షటర్ బాషా, అధిక సంఖ్యలో ముస్లిం పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం



**రావులపాలెం, మార్చి 18, (ప్రభాతవార్త) :** రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఆదర్శప్రాయమైన వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. అభివృద్ధి కమిటీ సెక్రటరీ, రెడ్డి డ్రగ్స్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పారిశ్రామికవేత్తగా మారి సమాజానికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి విద్యే మూలాధారమని, కుటుంబ వ్యవస్థ బలపడాలంటే ప్రతి ఒక్కరికి విద్య అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయిలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు పి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్. అరుణ్ కుమార్, అధ్యాపకులు బిపియన్ రెడ్డి, సుభాషిని, సుమలత, హరిబాబు, చిన్నబాబు, వరప్రసాద్, రాజేంద్ర, సిద్ధార్థ, సౌజన్య, దుర్గాదేవి, శ్రీనివాస్, వెంకటలక్ష్మి, యువరాజ్, సుందర్ రామిరెడ్డి, జాయ్ మేడం, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు గంగవరం ముత్యాలమ్మ అమ్మవారికి విశేష పూజలు




**కె.గంగవరం, మార్చి 18, (ప్రభాతవార్త):** గంగవరం మండలం గంగవరం గ్రామ దేవత అయినటువంటి శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ఉగాది పండుగ ఉత్సవాల సందర్భంగా విశేష పూజలు ప్రత్యేక దర్శనాలు వివిధ భజన బృందాలచే భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో పూలదండలతో మామిడి తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు. ఉగాది పర్వదినం రోజున గ్రామ దేవత అయినటువంటి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు పొందవలసిందిగా కమిటీ వారు ,భక్త బృందం కోరుతున్నారు.

# చేసిన సేవలు గుర్తింపు తెస్తాయి

## -మదర్ తెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీలో ఉగాది పురస్కార మహోత్సవం



**రావులపాలెం, మార్చి 18 (ప్రభాతవార్త) :**రావులపాలెం మండలం ఊబలంకలోని చిర్ల సోమసుందర్ రెడ్డి పార్క్లో మదర్ తెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పి, కళారత్న డాక్టర్ కొండ నరసింహారావు, శ్రీమతి అలివేలు మంగాదేవి పాల్గొన్నారు. గ్రామ పండితుడు ఆనందశర్మ పంచాంగ శ్రవణం నిర్వహించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ సుబ్బరాజు వర్మ, ఆర్గనైజర్ వీరరాఘవ రెడ్డి చేతుల మీదుగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 40 మంది సేవామూర్తులను దుస్సాలతో ఘనంగా సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు కిషోర్, ఆశ దంపతులు సేవామూర్తులను అభినందిస్తూ, ఇలాంటి సత్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని తెలిపారు.ప్రస్తుత సమాజంలో యువతలో దైవభక్తి పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందుకోసమే పంచాంగ శ్రవణం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 200 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరిగడ్డ నరసింహమూర్తి, కొవ్వూరి దుర్గారెడ్డి, మల్లిడి చిట్టిరెడ్డి, కర్రి సత్తిరెడ్డి, చిన్నం సోమిరెడ్డి, కమిటీ సభ్యులు తమలపూడి తాతారెడ్డి, నల్లమిల్లి వాసురెడ్డి, నల్లమిల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దంగేరు జడ్పిపి పాఠశాలలో ఉగాది వేడుకలు



**కె.గంగవరం, మార్చి 18, (ప్రభాత వార్త):** మండలంలోని దంగేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పంచాంగ శ్రవణం నిర్వహించడం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా జానకి ప్రియ తెలుగు తల్లి వేషధారణలో పలువురిని అలరించింది. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సాంప్రదాయ వస్త్రధారణలో వచ్చి ఉగాది పచ్చడి తయారు చేసే విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. గంగవరం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లలో 2 వ రోజు హిందీ పరీక్ష జరగగా, మొత్తం 516 మంది లో 514 మంది హాజరు అయ్యారు. పామర్రు సెంటర్ లో ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు హిందీ పరీక్ష కు మినహాయింపు ఇవ్వబడింది అని,వారు పరీక్ష రాయనవసరం లేదు అని విద్యాశాఖ వారు తెలియజేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps